Vimta Labs Limited
Registered Office
142, IDA Phase II, Cherlapally
Hyderabad-500 051,Telangana, India
T : +91 40 2726 4141
F : +91 40 2726 3657

Driven by Quality. Inspired by Science.

VLL\SE\018\2023-24
Date: 04.05.2023

Listing Centre
BSE Limited
P.J.Towers, Dalal Street
Mumbai: 400001
Scrip Code : 524394

Asst Vice President
National Stock Exchange of India Limited
"Exchange Plaza", Bandra
Kurla Complex, Bandra (E)
Mumbai – 400051
Scrip Code : VIMTALABS

Dear Sirs,

Sub: Newspaper Publication.

Pursuant to regulation 47(3) of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015, please find enclosed herewith Audited Standalone and Consolidated Financial Results for the 4th Quarter and financial year ended 31st March 2023, published in Financial Express (English) and Andhra Prabha (Telugu) on 04th May 2023.

This is for your information and records.

Thanking you,

Yours faithfully,
for VIMTA LABS LIMITED

Sujani · V

Sujani Vasireddi
Company Secretary

VIMTA LABS LIMITED HYDERABAD-51

Encl: as above.

Retail investors' average ticket size falls in FY23: Amfi

PRESS TRUST OF INDIA
New Delhi, May 3

1.62 CRORE FOLIOS ADDED

■ The 42-player mutual fund industry added 1.62 crore folios, rising to 14.57 crore in March 2023

■ A total of 13.28 crore or 91.1% is accounted for retail investors, followed by high net worth individuals (1.19 cr)

MUTUAL FUNDS AS an investment vehicle have gained popularity among investors, but the average ticket size of retail investors dropped by close to 3% to ₹68,321 in the previous financial year.

Retail investors had an average account size of ₹70,199 as of March 2022, compared with ₹68,321 at the end of March this year, according to data published by the Association of Mutual Funds in India (Amfi).

Institutional investors had the highest ticket size at ₹10.11 crore per account during the period under review.

In terms of schemes, the average ticket size is relatively higher for liquid and debt-oriented schemes, which are primarily dominated by institutional investors.

The average ticket size for debt-oriented schemes was ₹14.53 lakh, while the same for equity-oriented funds was ₹1.54 lakh.

Generally, equity assets have a longer average holding period, compared with non-equity assets, with 45% of equity assets having been held for more than two years. Retail investors held 56.5% of equity assets for over two years.

Also, there has been a consistent increase in investor accounts over the past few years due to increasing awareness about mutual funds, ease of transactions through digitisation and a sharp surge in equity markets.

The 42-player mutual fund industry added 1.62 crore folios in 2022-23. Since December 2014, there has been a steady increase in investor accounts, from 4.03 crore to 12.95 crore in March 2022, to finally 14.57 crore in March 2023. Of this 14.57 crore, a total of 13.28 crore or 91.1% is accounted for retail investors, followed by high net worth individuals (1.19 crore) and institutional investors (9.82 lakh).

Folios are numbers designated to individual investor accounts. An investor can have multiple folios. Mutual funds inflow in FY23 rose around 7% to ₹40.05 trillion, against ₹37.70 trillion in the previous fiscal.

Wall Street subdued on caution ahead of Fed decision

ANKIKA BISWAS & SRUTHI SHANKAR
May 3

WALL STREET'S MAIN indexes were muted on Wednesday as investors steered clear of big bets ahead of the Federal Reserve's policy decision later in the day, while regional banks took a breather after a steep selloff in the previous session.

Major US stock indexes dropped more than 1% on Tuesday as regional bank shares tumbled on renewed fears over the financial system and as investors tried to gauge how much longer the Fed may need to hike interest rates.

Regional lender PacWest Bancorp, one of the worst hit stocks in the previous session, gained 4.1% on Wednesday, while the KBW Regional Banking index advanced 1.4%.

While the Fed is widely expected to deliver a 25-basis point interest rate hike, investor focus will be on cues if further hikes are on the cards.

"The Fed is still stuck between a rock and a hard place," said Joshua Chastant, senior investment analyst at GuideStone Financial Resources. "Inflation is still elevated and unemployment is very low, so they're trying to walk the tightrope of not sending a signal that they're completely done hiking rates, but also not necessarily wanting to send the economy into a downcycle."

Global central banks have embarked on an aggressive interest rate hike campaign to tackle inflation, with the Fed already having hiked its benchmark rates nine times by 475 basis points to a range of 4.75%-5.00%. **— REUTERS**

Busted US banks wipe out $54 bn of stocks, bonds

PAIGE SMITH & JILL R SHAH
May 3

MARKET VALUES SPIRAL

Shuttered banks have seen billions knocked off market capitalisations



Source: Bloomberg

THE COLLAPSES THAT claimed four US lenders this year have stuck investors with more than $54 billion of losses, after First Republic Bank's demise added to the pile of nearly worthless securities and sent some peers into a new tailspin.

The tally includes $46.9 billion of market capitalisation erased since February 28, just before the bank turmoil began in earnest, and about $7.5 billion gone from bonds and preferred shares, according to calculations by *Bloomberg*.

Combined, the shares of all four as of Tuesday had only about $725 million of value remaining — and when bank failures are completely resolved, there's typically nothing left at all. Preferred shareholders and bondholders weren't included in the plans to salvage First Republic, Silvergate Capital, Silicon Valley Bank or Signature Bank, either.

First Republic alone had $800 million of unsecured bonds outstanding that are now quoted at little more than one penny on the dollar. S&P Global Ratings said late Tuesday that default is a virtual certainty.

It's a stark reminder of how quickly financial companies can collapse, and that they leave little to compensate stockholders or junior debt owners, who stand at the back of the line for recoveries.

The prospect of similar losses at more lenders hung over trading on Tuesday, when KBW's index of regional bank stocks dropped 5.5%.

"This is how the market is supposed to work," said Ross Levine, a finance professor at the University of California, Berkeley's Haas School of Business. "They took on risks, made money while the risks were paying off, and then lost money when the risks failed." Levine said he expects to see losses among other banks tied to the interest-rate risk that helped take down the four lenders.

The New York Stock Exchange formally suspended trading in First Republic Bank securities on Tuesday, after an announcement that JPMorgan Chase & Co would acquire the lender. Cohen & Steers, a buyer of regional bank securities, has sold preferred shares in recent weeks, limiting exposure to the sector while the firm evaluates how to proceed.

Speculation about the rest of the sector has rippled through other banks. PacWest Bancorp plunged 28% to close at a record low on Tuesday, while Western Alliance Bancorp tumbled 15%, even though both have posted some relatively upbeat quarterly results. The pair has shed more than $5 billion of market value this year, and quotes for some of PacWest's debt hover at about two-thirds of their original value.

Mike Mayo, the Wells Fargo bank analyst who is often unsparing in his critiques, sees some strength among the larger regionals.

"Our call is no more banks in the S&P 500 are going to fail anytime soon," Mayo said in an interview. "That doesn't eliminate concerns related to commercial real estate, asset-liability management, funding, a potential recession, and a slew of many smaller banks which, while not systemic, could get headlines if they got caught off-sides." **— BLOOMBERG**

Fintech revenues to grow sixfold: BCG

AJAY RAMANATHAN
Mumbai, May 3

REVENUES OF FINANCIAL technology companies are expected to grow sixfold to $1.5 trillion by 2030, a report by Boston Consulting Group (BCG) and QED Investors showed.

Currently, the $12.5-trillion financial services industry is concentrated in North America and the Asia-Pacific region. By 2030, the Asia-Pacific region is expected to outpace the US and become the world's largest financial technology market. The region is expected to rise at a compound annual growth rate of 27%, aided by fast-growing fintechs, which will facilitate financial inclusion.

"Attractive demographics, native technology and engineering capabilities and prudent regulations, combined with the sheer necessity to innovate for accelerating the upliftment of large mass of humanity, make APAC the centre of gravity for fintechs," says Yashraj Erande, managing director and partner, BCG.

The report contends that more growth in expected to occur in developing countries in the Asia-Pacific region like China, India and Indonesia as they have the largest fintechs, voluminous under-banked populations, a huge number of SMEs and a rising tech-savvy youth and middle class.

By 2030, the Asia-Pacific region is expected to outpace the US and become the world's largest financial technology market

"India is undergoing major fintech activity with the emergence of local champions such as Paytm and Razorpay. There is a clear opportunity in the country for fintechs to provide financial-services access to India's 190 million un-banked adults," the report said. "We expect major fintech revenue growth in India to be spurred by expanding GDP, the rise of the educated middle class, younger demographics coming of age and increasing fintech penetration."

Lending, neobanking and wealth technology platforms will drive the growth of financial technology companies in India.

While Latin America will see an accelerated penetration in financial technology, North America will continue to be a key fintech and innovation hub, the report said.

The US will account for 32% of global fintech revenue growth through 2030, aided by a sharp increase in B2B2X (B2B to any end user) and B2b businesses and expansion by monoline fintechs into additional products and services.

The fintech market in Europe is also expected to grow sharply.

The report comes at a time when various start-ups have been struggling to garner funds from private equity investors.

Irdai revises pay norms for core mgmt team

MITHUN DASGUPTA
Kolkata, May 3

INSURANCE REGULATOR IRDAI has proposed revised guidelines to be applicable for remuneration payable to key managerial persons of private sector insurers from the current financial year to ensure alignment of their compensation with prudent risk taking, effective supervisory oversight and stakeholders engagement.

Issuing an exposure draft, the regulator has proposed to replace the extant guidelines on remuneration of non-executive directors and key managerial person of private sector insurers, which came into effect from October 1, 2016.

These guidelines have been in force for over six years and based on the experience of implementation and compliance by the insurers, Irdai has decided to bring remuneration of other key managerial persons (KMPs) also within the ambit of the guidelines.

Irdai said the objectives of the revised guidelines are to ensure effective governance of compensation, alignment of compensation with prudent risk taking and effective supervisory oversight besides stakeholders' engagement.

"Insurers should formulate and adopt a comprehensive board approved remuneration policy covering all key managerial persons. The policy should be formulated such that the performance-based variable remuneration shall not encourage key managerial persons to take inappropriate or excessive risks," said the exposure draft on Insurance Regulatory and Development Authority of India (Remuneration of Key Managerial Persons of Insurers) Guidelines, 2023.

Insurance company's boards should ensure that in structuring, implementing and reviewing the remuneration policy, the decision-making process identifies and manages conflicts of interests and is properly documented, it said.

FROM THE FRONT PAGE

Performance based fees for mutual funds soon

Splitting of transactions by MF distributors, churning of investments, and asset management companies not having a system to identify violations of the guidelines, were inconsistencies highlighted by the markets regulator in its letter to AMFI in March.

Industry experts have earlier said that some distributors do indulge in switch transactions, which means moving money from one scheme to another. While this gets registered as new money coming into a scheme, the redemption is not actually realised by anyone, given the money is just being shifted from one scheme to another.

Kumar also said that the regulator was working on a framework for MF Lite regulations for AMCs, which would allow for easier norms and less compliance compared to the present regulations. The regulator recognises, he said, that for fund houses offering a specific product, certain norms may not be relevant. Therefore, if there was a scope to ease the compliance burden for them, the regulator would actively work on a new set of regulations.

This was in line with Sebi chairperson Madhabi Puri Buch's statement during the regulator's board meeting in March. "If mutual fund regulations are of 100 pages today, the target is to bring it down to just 10 pages... and that's going to come for passive funds," she had said.

జూ. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయండి

• సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్) ను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, వారి న్యాయమైన ఇతర డిమాండ్లను పరిష్కరించాలని సీఎం కేసీఆర్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆరు రోజులుగా 9350 మంది జేపీఎస్‌లు ఆందోళన చేస్తున్నారని, వెంటనే వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని సూచించారు. ఈవిషయమై సీఎం కేసీఆర్‌కు బుధవారం ఆయన బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో ఇక కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ అనే పదమే ఉండదని అసెంబ్లీ వేదికగా చెప్పి అమలును విస్మరించారని దుయ్యబట్టారు. సచివాలయ ప్రారంభోత్సవం రోజునా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నామని ప్రకటించారని, కాని ఎల్లగా కాంట్రాక్టు ఉద్యోగం చేస్తున్న జేపీఎస్‌లను క్రమబద్ధీకరించడం లేదని మండి పడ్డారు. గ్రామాల అభివృద్ధిలో జేపీఎస్‌ల పాత్ర కీలకమని సీఎంకు గుర్తు చేశారు. ప్రగతి భవన్‌లో మీరు మాత్రమే సేదతీరడం కాదని, ప్రజలు ఉద్యోగుల భాగోగులను చూడాలని హితవు చెప్పారు. జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయని పక్షంలో ఉద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

బెదిరింపు కాల్స్ వస్తున్నాయి... భద్రత పెంచండి

• డీజీపీ అంజనీకుమార్‌ను కోరిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: అపరిచిత వ్యక్తుల నుంచి తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని, తనకున్న భద్రతను రెట్టింపు చేయాలని డీజీపీ అంజనీ కుమార్‌ను దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు కోరారు. భద్రత పెంచాలని గతంలోనే దరఖాస్తు చేశానని, మరోసారి బుధవారం డీజీపీని కలిసి తాజాగా దరఖాస్తు ఇచ్చినట్లు చెప్పారు. డీజీపీ అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ డీజీపీకి దరఖాస్తు అందించానని చెప్పారు. భద్రత పెంపు విషయంలో తాను ఇచ్చిన దరఖాస్తు పట్ల ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని అడిగితే మౌనమే సమాధానంగా కనిపించిందన్నారు. జూబ్లీహిల్స్ రేప్ కేసులో ప్రముఖుల పాత్ర, ఓఆర్ఆర్ టోల్ లీజును ఐఆర్‌బీ సంస్థకు అప్పగించడం వంటి అంశాలో ప్రశ్నిస్తుండడంతో బెదిరింపు ఫోన్లు ఎక్కువవుతున్నాయన్నారు. గతంలో ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా అక్రమాలపై ప్రశ్నించిన సతీష్ అనే వ్యక్తిని దారుణంగా హత్య చేసిన విషయం అధికారులకు వివరించినట్లు చెప్పారు. ఆదేవిధంగా 2014 నుంచి ఇప్పటి వరకు పోలీసుశాఖ కొనుగోలు చేసిన వాహనాల గురించి సమాచార హక్కు చట్టం ద్వారా అడిగానని పేర్కొన్నారు.

ఓఆర్ఆర్ టెండర్‌తో సర్కార్‌కు రూ.15 వేల కోట్ల నష్టం

• కాంగ్రెస్ సీనియర్ నేత బక్కా జడ్సన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఔటర్ రింగ్ రోడ్డు టెండరును తక్కువగా కోట్ చేసి సంస్థకు ఇవ్వడంతో తెలంగాణ సర్కార్ ఖజానాకు రూ. 15 వేల కోట్లకు పైగా నష్టం జరిగిందని సీనియర్ కాంగ్రెస్ నేత బక్కా జడ్సన్ అన్నారు. దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1,014 కిలోమీటర్ల లేన్లకు 10 ఏళ్ల ఒప్పందానికి రూ. 8,875 కోట్లు ఖర్చు.. తెలంగాణలో ఓఆర్ఆర్‌కు 1,264 కిలోమీటర్ల రోడ్డుకు 30 ఏళ్లకు రూ. 7,380 కోట్లే వస్తాయా..? అని ఆయన ప్రశ్నించారు.

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులను సమీక్షించాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఉందని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల సమీక్షలో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్‌పై సమీక్ష జరగకపోవడంతో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పరివాహక ప్రాంత రైతులు ఆందోళనలో ఉన్నారని ఆయన చెప్పారు. రిజర్వాయర్ కోసం 9 ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.

ప్రయివేటు ఇంటర్ విద్యార్థులకు హాజరు మినహాయింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మే/ జూన్ లో నిర్వహించ బోయే ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలకు ఆన్ లైన ప్రయివేట్ విద్యార్థులకు హాజరు మిన హాయిం పునిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికా రులు తెలి పారు. అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు ఆర్ట్స్/ హ్యూమ నిటీస్ గ్రూపుల అభ్యర్థులు ఈనెల వారు రూ. 500 ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించి పరీక్షలకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 10 వరకు గడువిచ్చినట్లు తెలిపారు.

ఏప్రిల్‌లో 60 లక్షల టన్నుల బొగ్గు రవాణా

• సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సింగరేణిలో ఏప్రిల్ నెలలో 60 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపినట్లు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. శ్రీధర్ తెలిపారు. గత ఏడాది ఇదే నెలలో జరిపిన బొగ్గు రవాణాపై 5.7 శాతం వృద్ధిరేటు సాధించినట్లు తెలిపారు. బొగ్గు ఉత్పత్తిలో 4.7 శాతం వృద్ధి, ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ 12.6 శాతం వృద్ధి సాధించినట్లుగా ఆయన వెల్లడించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా తదితర అంశాలను సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల మేనేజర్లతో సీఎండీ శ్రీధర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో నిర్దేశించిన 55.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడం, 55.8 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడంతో పాటు 410 క్యూబిక్ మీటర్ల మేరకు ఓవర్ బర్డెన్ తొలగించడం అభినందనీయ మన్నారు. ఇదే ఒరవడితో మరింత మెరుగుగా పని చేయాలన్నారు. మే నెలలో 67.58 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని, అందుకు రోజుకు కనీసం 2.20 లక్షల టన్నుల ఉత్పత్తి చేస్తేనే లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్) ఎన్ బలరామ్, డైరెక్టర్ ఆపరేషన్ ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి. వెంకటేశ్వర్‌రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డీఎన్ ప్రసాద్, జి. అల్విన్, జీఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో వృద్ధురాలు మృతి

హైదరాబాద్/ నెక్కొండ, ప్రభన్యూస్: ఉమ్మడి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్లపల్లిలో వీధి కుక్కల దాడిలో వృద్ధురాలు వీరమ్మ తీవ్రగాయాల పాలైంది. ఆమెను వరంగల్‌లోని మహాత్మాగాంధీ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కన్నుమూసింది. బుధవారం రాత్రి వృద్ధురాలు ఇంటి బయట నడుచుకుంటూ వెళ్తుండగా కుక్కలు ఆమెను వెంబడించాయి. కుక్క వృద్ధురాలిపై దాడి చేసి గాయపరచడంతో గమనించిన స్థానికులు ఆమెను హుటాహుటిన వరంగల్ యంజియంకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందినట్లు వైద్యులు వివరించారు.

పాలేరులో షర్మిల పాదయాత్ర

• ఎన్నికల కోసం ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన పాదయాత్రను మళ్లీ కొనసాగించనున్నారు. ఈ సారి పాదయాత్ర తాను పోటీ చేయదల్చుకున్న నియోజకవర్గమైన పాలేరులో ఎక్కువ రోజులు కనీసం 25 రోజుల పాటు ఉండబోతున్నట్లు తెలిసింది. పాదయాత్రపై హైకోర్టు అనుమతించిన దృష్ట్యా తిరిగి పాదయాత్రను చేపట్టాలని నిర్ణయించారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సాంలొడంలో ఆమె పాదయాత్ర రెండు నెలల క్రితం నిలిచి పోయిన విషయం తెలిసిందే. పాదయాత్రను అర్ధాంతరంగా నిలిపివేయాల్సి వచ్చిన తర్వాత మళ్లీ యాత్రకు అనుమతివ్వాలని పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. పోలీసులు ఆమె దరఖాస్తును తిరస్కరిస్తూ అనుమతి నిరాకరించారు. అయితే ఆమె హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు యాత్రకు షరతులతో కూడిన అనుమతినిచ్చింది. ఈ నేపథ్యంలో నిలిచిపోయిన యాత్రను మళ్లీ కురవి మండలం నుంచి ప్రారంభించి పాలేరులో ముగించాలని షర్మిల నిర్ణయం తీసుకున్నారు.

వివేకా హత్య కేసులో...

అవినాష్ పాత్ర ఉంది

- రెండు నేరాలుగా పరిగణన
- హత్యతో పాటు సాక్ష్యాలు మాయంచేయడం మరోటి
- ఆయన్ని అరెస్ట్ చేయాలి
- కస్టడీలోకి తీసుకోవాలి
- సీబీఐ కౌంటర్ అఫడవిట్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పాత్ర ఉందని, ఆయన్ను అరెస్టు చేసి కస్టడీకి తీసుకుని కీలక అంశాలను రాబట్టుకోవాల్సి ఉందని హైకోర్టులో సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. దాదాపు 80 పేజీల కౌంటర్‌లో వివేకానందరెడ్డి హత్యకు ముందు, తదుపరి ఘటనలు , హత్యలో కీలకమైన వ్యక్తులు వారి వెనుక ఉన్న కుట్రదారులకు సంబంధించిన వివరాలతో పాటు వివేకానందరెడ్డి హత్యకు ఉపయోగించిన గొడ్డలి ఎక్కడ ఉందో కూడా తెలుసుకోవాల్సి ఉందని హైకోర్టుకు నివేదించింది. అవినాష్ రెడ్డిని కొన్ని రోజుల పాటు తాము విచారించి నప్పటికీ ఆయన దురుద్దేశంతో సహకరించడం లేదని వివరించింది. తామడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలను దాటవేస్తున్నారని, వాస్తవాలు చెప్పడంలేదని తెలిపింది. దర్యాప్తును తప్పుదోవ పట్టిస్తున్నందున ఆయన్ను అరెస్టు చేసి కస్టడీకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉందని విన్నవించింది. దర్యాప్తును తప్పించుకునేందుకే ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు, సుప్రీంకోర్టులలో దాఖలు చేస్తున్నారని ఆరోపించింది. పలు కీలక అంశాలపై అవినాష్ రెడ్డిని ప్రశ్నించాల్సిఉందని కౌంటర్‌లో కోర్టును సీబీఐ అభ్యర్థించింది. హత్యకు ఉపయోగించిన గొడ్డలి ఇంకా దొరకలేదని, అది ఎక్కడ ఉంది ? ఎక్కడ పడేశారు ? హత్యకు కుదిరిన రూ. 40 కోట్ల డీల్‌తో పాటు హత్య కోసం వినియోగించిన రూ. 4 కోట్ల లావాదేవీలను గురించి అవినాష్ రెడ్డి నుంచి రాబట్టాల్సిఉందని తెలిపింది. ఆయనకు ఈ విషయా లన్నీ తెలుసునని కౌంటర్‌లో నివేదించింది.

వివేకా హత్య కేసు ఒకటి కాదని రెండుగా పరిగణించాలని సీబీఐ పేర్కొంది. ఒకటి హత్య కాగా, రెండోది సాక్ష్యాలు మాయం చేయడం రెండోది.

హత్యకు ముందు రోజు, హత్య జరిగిన రోజు, ఆ తర్వాత అవినాష్‌రెడ్డి ఎక్కడు న్నారనే అంశంపై స్పష్టత రావాల్సి ఉందని విన్నవించింది. వివేకానందరెడ్డి హత్యలో ఎ4 గా ఉన్న షేక్ దస్తగిరి వెంట ఓబుల్ రెడ్డి, భరత్ యాదవ్‌లు వెంటాడుతున్నారని, ఎందుకు వారు ఆయన వెంట పడుతున్నారో తెలుసుకోవాల్సి ఉందన్నారు. హత్య రోజు అవినాష్ రెడ్డి ఇంటికి సునీల్ యాదవ్ ఎందుకు వెళ్లారు ? హత్యకు సంబంధించి ఇప్పటికే అరెస్టయిన వారితో పాటు ఇంకెవరైనా ఉన్నారా ? హత్యకు జరిగిన కుట్రలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది ? నిర్ధారణ చేసు కోవాల్సిఉంది. హత్యానేరాన్ని తనపై వేసుకుంటే రూ.10 కోట్లు ఇస్తామంటూ అవినాష్ రెడ్డి సన్నిహితు డు ఎ5 నిందితుడు దేవిరెడ్డి శివశంకరరెడ్డి ఆఫర్ చేసినట్లు గంగాధర్ రెడ్డి చెప్పారని, అందులో వాస్తవ మెంత? వివేకా హత్యకు సంబంధించి సాక్ష్యాలను చెరిపేయడంలో అవినాష్ రెడ్డి పాత్ర ఉందని, ఆయన బయట ఉంటే ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పేందుకు భయపడుతున్నారని, కొందరు సాక్షులను అవినాష్ రెడ్డి ప్రభావితం చేశారని నివేదించింది. వివేకానందరెడ్డి పీఏ ఎంవి కృష్ణారెడ్డి, అప్పటి సీఐ శంకరయ్య సీబీఐకి వాంగ్మూలం ఇచ్చి మాటమార్చారని, దీన్నిబట్టే వారు ఆయన వల్ల ప్రభావితులయ్యారన్న విషయం తేటతెల్లం అవుతుందని విన్నవించింది. అవినాష్ రెడ్డిపై నాలుగు క్రిమినల్ కేసులున్నా యని తెలిపింది. వివేకానందరెడ్డి హత్యలో ఆయన కూతురు సునీతా రెడ్డి, అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, ఆయన బావ మరిది శివప్రకాష్ రెడ్డి ప్రమేయంపై ఎలాం టి ఆధారాలు లభించ లేదని స్పష్టం చేసిం ది.అంతే కాదు వివేకా నం దరెడ్డి రాసిన లేఖను దాయ డంలో ఎలాంటి దురుద్దేశంలేదని తెలిపిం ది. తాము పులివెందుల వచ్చిన తర్వాత తీసుకుం దామని లేఖను షర్మిల లేదా విజయమ్మకు ఇవ్వాలని పీఏ కృష్ణారెడ్డికి చెప్పారని, ఆయనకు చెప్పిన మేరకే వారు హత్య ఘటనలో దొరికిన లేఖను తీసుకుని పోలీసులకు అప్పగించారని నివేదించింది. ఒకవేళ లేఖను దాయ కపోతే దాని ఆచూకి దొరికేది కాదని సీబీఐ అభిప్రాయ పడింది. కడప ఎంపి టికెట్ తనకు లేదా విజయమ్మ లేదా షర్మిలకు ఇవ్వాలని వివేకానందరెడ్డి కోరారని, తనకు దక్కకపోతే షర్మిల పోటీ చేసేందుకు ఒప్పించారని కూడా సీబీఐ గుర్తు చేసింది.

వివేకానందరెడ్డి పీఏతో పాటు వంట మనిషి కొడుకు ప్రకాష్‌ను విచారించిన సీబీఐ

వివేకానందరెడ్డి హత్యకు కూపీ లాగడంలో భాగంగా మంగళవారం వివేకానందరెడ్డి పీఏ ఎంవి కృష్ణారెడ్డిని సీబీఐ హైదరాబాద్‌లోని సీబీఐ కార్యాలయంలో విచారించిన విషయం తెలిసిందే. బుధవారం కూడా మరోమారు కృష్ణారెడ్డిని సీబీఐ విచారించింది. ఆయనతో పాటు వివేకానందరెడ్డి ఇంట్లో వంట మనిషిగా ఉన్న లక్ష్మీదేవి కొడుకు ప్రకాష్‌ను కూడా అధికారులు విచారించారు. తొలుత ఇద్దరిని వేర్వేరుగా విచారించిన అధికారులు తర్వాత ఇద్దరిని కలిపి విచారించారని సమాచారం. వివేకాందరెడ్డి రాసిన లేఖను దాచిపెట్టడానికి గల కారణాలను తెలుసుకుని సీబీఐ అధికారులు నమోదు చేసుకున్నారు.

టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: టెట్ నిర్వహించి సంవత్సరం గడుస్తున్నా 15 వేల టీచర్ పోస్టులకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకుండా టీఆర్టీ నోటిఫికేషన్‌పై ప్రభుత్వం కాలయాపన చేస్తోందని తెలంగాణ రాష్ట్ర డీఎడ్ బీఎడ్ అభ్యర్థుల సంఘం అధ్యక్షుడు రావుల రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూరి కాకుండా, టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేయకుండా ఉండడంతో లక్షలాది మంది అభ్యర్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంలో విద్యాశాఖ, ఆర్థిక శాఖ మంత్రులు వెంటనే చొరవ తీసుకొని 15వేల టీచర్ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్‌ను జారీ చేయాలని బుధవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్ ఆంధ్రప్రభ : ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామన్న బాధతో కొందరు, చిన్నచిన్న కారణాలను మరి కొందరు ఆత్మ హత్యలు చేసుకుని తల్లిదండ్రులకు జీవితాంతం కన్నీటిని మిగుల్చుతున్నారు. అలాంటిదే ఈ సంఘటన. పాతబస్తీలోని చత్రినాక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న సురేఖ అనే అమ్మాయి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చత్రినాక ప్రాంతంలోనే గల పోలీస్ శాఖలో విషాదాన్ని నింపింది. చత్రినాకలో పీఎస్‌గా పనిచేస్తున్న సురేఖ స్వగ్రామం రంగారెడ్డి జిల్లా కందుకూరు. ఉద్యోగం నిమిత్తం నగరానికి వచ్చిన ఆమె తన సోదరితో కలిసి ఆలియాబాద్‌లో ఇల్లు కిరాయికి తీసుకుని ఉంటున్నారు. బుధవారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య విషయం తెలుసుకున్న పోలీసులు సురేఖ ఇంటికి చేరుకున్నారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని భౌతిక కాయాన్ని పోస్టు మార్టం నిమిత్తం భౌతిక కాయాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. అయితే, రెండు రోజుల క్రితం సురేఖకు వివాహం నిశ్చితార్థం అయింది. తనకు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారనే బాధతో ఆత్మహత్య చేసుకుందా ? లేదా ఇంకే కారణమైనానా ఉందా ?అనే విషయాన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య సమాచారంతో పాతబస్తీలోని పోలీసులు కలవరపడ్డారు. సహచర సిబ్బందితో పాటు ఫిర్యాదులు చేసేందుకు వచ్చినవారితో కలివిడిగా మాట్లాడి ధైర్యం చెప్పే సురేఖ ఆత్మహత్య చేసుకుందని నమ్మలేక పోతున్నామని పోలీసులు తెలిపారు.

ఆర్టీసీతో ఆటలాడితే ఉపేక్షించం

• ఎండీ సజ్జనార్ • విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లపైదాడులకు దిగుతున్న వాహనదారులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రం లో ప్రజా రవాణా వ్యవస్థలో అగ్రస్థానంలో ఉన్న టీఎస్ ఆర్టీసీతో ఆటలాడితే ఉపేక్షించేదిలేదని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఆర్టీసీ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించే వాహనదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనంపై వెళ్తూ టీఎస్ ఆర్టీసీ బస్సును వెనుక నుంచి కాలితో నెడుతూ ఓ యువకుడు తీసుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మిధాని డిపోకు చెందిన బస్సు 104-ఎ రూట్‌లో వెళ్తుండగా ఓ యువకుడు ద్విచక్ర వాహనం నడుపుతూ ఒక కాలితో బస్సు వెనకభాగాన్ని నెడుతున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. ఈ ఘటనపై సజ్జనార్ స్పందించారు. సామాజిక మాధ్యమాల్లో పాపులారిటీ కోసం రహదారులపై ఇలాంటి పిచ్చి చేష్టలు చేయవద్దని ట్వీట్ చేశారు. "వెర్రి వేయి విధాలంటే ఇదే... సోషల్ మీడియా లో పాపులారిటీ కోసం రోడ్లపై ఇలాంటి పిచ్చి వేషాలు వేయకండి... ప్రమాదాల బారిన పడి మీ తల్లిదండ్రులకు కడుపుకోత మిగల్చకండి" అంటూ సూచించారు. బస్సులపై ఇలాంటి ఆకతాయి చేష్టలకు దిగితే సంస్థ చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కాగా, ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్సుల విధ్వంసంతో పాటు విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లు, కండక్టర్లపై ఘర్షణకు దిగడం సర్వసాధారణంగా మారింది. కొద్ది నెలల క్రితం నగరంలో మెహిదీపట్నం ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ యువకుడు తనకు సైడ్ ఇవ్వలేదన్న ఆగ్రహంతో డ్రైవర్‌పై దౌర్జన్యానికి దిగాడు. ఈ ఘటన కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో సంస్థ సదరు ద్విచక్ర వాహనదారునిపై చట్టపరమైన చర్యలకు దిగింది. విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్‌పై దౌర్జన్యానికి దిగినందుకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు సదరు యువకుడిపై కేసు నమోదు చేశారు. ఇలా గతంలోనూ విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లు, కండక్టర్లపై వాహనదారులు దాడులకు దిగడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గత నెలలో కూడా ఇదే తరహా ఘటనలు మరికొన్ని చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్‌లో ఉన్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ దారి ఇవ్వలేదని ఆకారణంగా ఓ యువకుడు ఆ బస్సు డ్రైవర్ పై దాడికి తెగబడ్డారు. ఈ నేపథ్యంలో ఇకపై ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎండీ సజ్జనార్ హెచ్చరించారు.

మమ్మల్నీ రెగ్యులరైజ్ చేయండి

• వర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు డిమాండ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పదకొండు ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయం ముందు బుధవారం ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా జేఏసీ ఛైర్మన్ డాక్టర్ ఎం.రామేశ్వర్‌రావు, కన్వీనర్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 11 వర్సిటీల్లో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 38 ప్రకారం డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన విధంగానే తమను కూడా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ఉస్మానియా వర్సిటీలోనూ కాంట్రాక్ట్ అధ్యాపకులు ఇదే విషయంపై ఆందోళన చేపట్టారు. తమను కూడా రెగ్యులరైజ్ చేయాలని ఓయూ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్ట్ అధ్యక్షుడు పరశురాం డిమాండ్ చేశారు.

బండి సహా బీజేపీ నేతలందరిదీ అబద్ధాల బతుకు

• ఆర్టీసీ ఛైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ మండిపడ్డారు. బండి సహా ఆ పార్టీ నేతలందరిదీ అబద్ధాల బతుకని ఆయన విమర్శించారు. జాతీయ పార్టీ అయినా రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను నియమించుకోవడమే బీజేపీ పార్టీ దురదృష్టమన్నారు. ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా మాట్లాడే భాష ఇదేనా...? అని ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బండి తెలివి మోకాళ్లలో ఉందని, ఆయన్ను పిచ్చి ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. బండి సంజయ్‌కు రైతుల మీద ఏ మాత్రం ప్రేమ ఉన్నా పంట నష్టపోయిన రైతులకు కేంద్రం నుంచి ఎకరానికి రూ.10వేలు తీసుకురావాలని సవాల్ విసిరారు. అమాయక ప్రజలను రెచ్చగొట్టడమే రాజకీయంగా బండి భావిస్తున్నారని దుయ్యబట్టారు.

కేజీబీవీల్లోని కాంట్రాక్ట్ ఉద్యోగుల బదిలీలకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని సమగ్రశిక్షా ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త జిల్లాల ప్రాతిపదికన బదిలీలను కోరుతూ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. కేజీబీవీ పాఠశాలల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, పీజీ సీఆర్‌టీలు, సీఆర్‌టీలు, ఏఎన్ఎంలు, అకౌంటెంట్లు, పీఈటీలు తాము కోరుకున్న చోటుకి బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు సమర్పించాలని పేర్కొన్నారు.